# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 29-07-2016**

వచ్చే నెల 7న జరిగే ప్రధాన మంత్రి నరేంద్రమోడి రాష్ట్ర పర్యటనకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రధాని పర్యటనపై క్యాంపు కార్యాలయంలో సిఎం శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, సింగరేణి సిఎండి శ్రీధర్, మెదక్ కలెక్టర్ రోనాల్డ్ రోస్, వివిధ శాఖల అధికారులు, ఎన్.టి.పి.సి, ఎఫ్.సి.ఐ.ఎల్, రైల్వే అధికారులు పాల్గొన్నారు. ప్రధానితో పాటు కేంద్ర మంత్రులు బండారు దత్తాత్రేయ, వెంకయ్య నాయుడు, పీయుష్ గోయల్, థామర్, అనంత కుమార్, ప్రధాన్, సురేష్ ప్రభు తదితరులు కూడా వచ్చే అవకాశం ఉండడంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. గజ్వేల్ లో జరిగే కార్యక్రమంలోనే ప్రధాన మంత్రి మిషన్ భగీరథను ప్రారంభించి, బహిరంగసభలో పాల్గొంటారన్నారు. మనోహరాబాద్ - కొత్తపల్లి రైల్వే లైను, రామగుండం ఫర్టిలైజర్ ప్లాంటు, వరంగల్ హెల్త్ యూనివర్సిటీలకు శంఖుస్థాపన చేస్తారన్నారు. జైపూర్ లో నెలకొల్పిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటును కూడా ప్రధాని జాతికి అంకితం చేస్తారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**